RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | ఆదివారం | పేజీలు : 6
సంపుటి : 3, సంచిక : 304 | నవంబర్ 09, 2025 | వెల : రూ.3-00



రేవంత్ రెడ్డి ఒత్తిడిలో ఉన్నారు..

3లో..

# జిల్లా మంత్రులెక్కడ..?

- ☐ సీతక్క, సురేఖక్క 'సీకేఎం,ఎంజీఎం' విజిట్ చేయండి
- ☐ పెద్దాస్పత్రిలో సూది ఉంటే దూది లేదు.. దూది ఉంటే సూది లేదు..!
- ☐ సమస్యల వలయంలో ఎంజీఎం
- ☐ రాజకీయాలు తర్వాత చేద్దాం
- ☐ ముందు ప్రజల సమస్యలను పరిష్కరిద్దాం
- ☐ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

"సూది ఉంటే దూది లేదు. దూది ఉంటే సూది లేదన్నట్లు"గా ఉంది ఉత్తర తెలంగాణ ఆరోగ్య వరప్రదాయిని ఎంజీ ఎం వరంగల్ ఆస్పత్రి పరిస్థితి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఉచితంగా అందించే బేసిక్ మందులు కూడా లేవని, వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు, ముగ్గురు మంత్రులున్న ఫలితం లేదన్నారు. ఎంజీఎంలో టెస్టులు చేసేందుకు కావాల్సిన కెమికల్స్ లేకపోవడంతో దీంతో పేషెంట్లు బయట టెస్ట్ లు చేయించుకోవడం దారుణమన్నారు.

**- మెయింటెన్స్ ఛార్జీలు ఇస్తలేరు**

ఆమె శనివారం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌ను సందర్శించి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంజీఎం హాస్పిటల్ లో వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నామన్నారు. తెలంగాణ వచ్చాక ఈ హాస్పిటల్ సరిపోదని కొత్తది కట్టుకోవాలనుకున్నామని.. వరంగల్ జైలు జాగను తీసుకొని 20 ఫ్లోర్లతో నిర్మించతలపెట్టిన హాస్పిటల్ ఆగిపోయిందన్నారు. ఇప్పుడున్న ఎంజీఎంలో పేషెంట్ల సంఖ్య పెరగటంతో ఒత్తిడి పెరిగిందన్నారు. ప్రజాపాలన, ప్రజల వద్దకు పాలన అని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కనీసం మెయింటెన్స్ ఛార్జీలు కూడా ఇస్తలేదని ఆరోపించారు.

**- ఇద్దరు మహిళా మంత్రులున్న మహిళలకు తిప్పలే**

బీఆర్ఎస్‌దా, కాంగ్రెస్‌దా ఎవరిదైనా అది తప్పే అన్నారు. "రాజకీయాలు ఎన్నికలున్న చివరి ఏడాది చేసుకుందాం. ఎంజీఎం లో పేద ప్రజలను ముందు చూడండి. ఇద్దరు మహిళా మంత్రులున్న సరే హస్పిటల్ లో మహిళలకు ఇబ్బందులు తప్పటం లేదు. బెడ్ కు ఇద్దరు పేషెంట్లు ఉన్న పరిస్థితి నెలకొంది. గవర్నమెంట్ డాక్టర్లు, నర్సులకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. సౌకర్యాలు లేకున్నా, ఒత్తిడి ఉన్న సరే పేషెంట్లను బయటకు పంపించకుండా వైద్యం చేస్తున్నారు" అని పేర్కొన్నారు. "ఈ ప్రభుత్వం కనీసం ల్యాబ్ రీ ఎజెన్సీ కి, మెయింటెన్స్ కూడా డబ్బులు ఇవ్వటం లేదు. ఇక ఇద్దరు మహిళా మంత్రులు ఉంటే ఏం లాభం? పాలిటిక్స్ కాదు సీతక్క, సురేఖ అక్క. ముందు మీరు

మిగతా 3వ పేజీలో..



## సీఎం రేవంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

- ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఉండాలని అభిలాష
- సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ

**వేద న్యూస్, డెస్క్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ (పూర్వపు ట్విట్టర్) ద్వారా జన్మదిన శుభాకాంక్షలు పంపిన మోదీ, రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా సుఖంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ, మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.


## ప్రతిఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



- మంత్రి పొన్నం ప్రభాకర్

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రాంత అభివృద్ధికి అవకాశంగా వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ సమయంలో, జూబ్లీహిల్స్ ప్రాంతానికి మరింత అభివృద్ధి సాధించడానికి ఇదే సరైన సమయం అని ఆయన వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం. గతంలో కంటోన్‌మెంట్ ఉపఎన్నికల్లో అభివృద్ధి ఆశయంతో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారు. అలాగే ఈసారి కూడా జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు, యువకుడు, విద్యావంతుడు కావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో ఉపయుక్తమని పేర్కొంటూ, ఆయనకు తమ అమూల్యమైన ఓటు వేయాలని ప్రభాకర్ కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపగల యువ నాయకత్వం అవసరమని గుర్తు చేశారు. నవంబర్ 11న జరగనున్న ఉపఎన్నికలో పోలింగ్ పట్ల ప్రజల్లో మరింత ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఓటరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించి ప్రజాస్వామ్య బలపరచాలని పిలుపునిచ్చారు.



## భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

**వేద న్యూస్, అనంతపురం :**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త మరియు కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాలు శనివారం జరిపారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి జయంతి కార్యక్రమాలకు శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని హిందూపురం రోడ్-బైపాస్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. అనంతరం బైపాస్ సర్కిల్‌ను అధికారికంగా "శ్రీ భక్త కనకదాస సర్కిల్"గా నామకరణం చేశారు. కనకదాస తత్వాలు సామాజిక సమానత్వం, భక్తి, మానవతా విలువలను ప్రతిబింబిస్తాయని లోకేష్ పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భారీగా ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్. సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు హాజరయ్యారు. జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గానాలు, కనకదాస జీవన స్ఫూర్తిని తెలియజేసే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రజల ఆశీస్సులు, కనకదాస చూపిన మార్గదర్శకం తెలుగు రాష్ట్రాల యువతకు ప్రేరణగా నిలుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## జాతీయత, ప్రజాస్వామ్యానికి ఆదర్శప్రాయ నేత

- ఎల్.కే. అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

**వేద న్యూస్, డెస్క్:**



భారత రత్న లాల్‌కృష్ణ అద్వానీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి, బీజేపీ నేత జీ. కిషన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ సిద్ధాంతాలకు మార్గదర్శ కుడైన అద్వానీ దేశ రాజకీయాలలో కీలక మార్పులకు నాంది పలికిన మహానుభావుడని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ, "భారతదేశ రాజకీయ పయనాన్ని మార్చిన మహోన్నత నాయకుల్లో అద్వానీ జీ అగ్రగణ్యులు. జాతీయత, ప్రజాస్వామ్యం, సాంస్కృతిక గర్వం అనే విలువలకు జీవితాంతం కట్టుబడి పనిచేసిన వ్యక్తి" అని కొనియాడారు. ఆద్వాణీ నాయకత్వం, నిష్కళంకత, వినయశీలత భారతీయ జనతా పార్టీనే కాకుండా దేశ రాజకీయాలకు దిశానిర్దేశం చేశాయని కిషన్ రెడ్డి అభినందించారు. ఆయన ఆశీస్సులు భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# ప్రజల పక్షానే తెలంగాణ జాగృతి

- సమ్మయ్య నగర్‌లో కుటుంబాలను పరామర్శించిన కవిత
- వరద బాధితులకు సహాయం ఎక్కడ అని ప్రశ్నించారు..?



**వేద న్యూస్, హన్మకొండ :**

వరదలతో నష్టపోయిన కుటుంబాల పరిస్థితిని తెలుసుకునేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శనివారం హన్మకొండలోని సమ్మయ్య నగర్‌ను సందర్శించారు. "జాగృతి జనంబాట" కార్యక్రమం భాగంగా బాధితులను కలుసుకుని వారి ఆవేదనను ఆత్మీయంగా విన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హన్మకొండ వచ్చి హామీలు ఇచ్చి 15 రోజులు గడిచినా, ఒక్క కుటుంబానికీ సహాయం అందలేదని విమర్శించారు. "ముఖ్యమంత్రి మాట గవర్నమెంట్ ఆర్డర్‌లా ఉంటుందని గతంలో ఆయనే అన్నారు. అయితే ఇక్కడ ఇచ్చిన మాటలు అమలులో కనిపించడం లేదు" అని కవిత వ్యాఖ్యానించారు. వరదల వల్ల ఇళ్లలో సామాను నష్టం, జీవనోపాధి దెబ్బతినడం, పిల్లల చదువుపై ప్రభావం వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం, పునర్వాస చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు మాటలు కాదు, మంచినీళ్లు, ఆహారం, పరిహారం, పునరావాసం వంటి చర్యలు కావాలి. తెలంగాణ జాగృతి ఎప్పటికీ ప్రజల పక్షానే నిలుస్తుంది. బాధిత కుటుంబాల కోసం మా మద్దతు కొనసాగుతుంది అని కవిత హామీ ఇచ్చారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, దిశ కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, నాయకులు పత్తి రాము, మాజీ జడ్పిటీసి నారోజీ గంగారాం, తోట సంగయ్య, సుదర్శన్ గౌడ్, కర్క అశోక్, ఇందూర్ కార్తిక్, పార్వతి ప్రవీణ్, నేరుగంటి బాలరాజు, కిసాన్ ఖేత్ అధ్యక్షులు అడప సాయిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శవపేటిక ప్రదానం




**వేద న్యూస్, రుద్రూర్ :**

లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ సీనియర్ సభ్యులు, జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్ పహాడే సహకారంతో రుద్రూర్ మండల కేంద్రంలోని చిక్కడపల్లి గ్రామ కమిటీకి శీతల శవపేటికను వారి సహకారంతో అందించారు. చనిపోయిన మృతదేహం చెడి పోకుండా ఉండడానికి కొరకు వాడే శీతల శివపేటిక (డెడ్ బాడీ డీ ఫ్రీజర్) ప్రజల సౌకర్యార్థం ఈ యొక్క శవ పేటికను గ్రామ కమిటీ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ సీనియర్ సభ్యులు జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్ సహకారంతో వారికి శనివారం గ్రామంలో అందజేశారు. గ్రామ విలేజ్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ ఈ రోజుల్లో చనిపోయిన వారి కొరకు అందరూ వాడుతున్నారని ఇంతటి మంచి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మా కమిటీ కి శీతల శవపేటిక అందజేసిన లైన్ శ్యాంసుందర్ పహాడె కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ గుండూరు ప్రశాంత్ గౌడ్, సభ్యులు లయన్ మచ్కూరి రమేష్, లయన్ డాక్టర్ మల్లేష్, లయన్ పార్వతీ ప్రశాంత్ మరియు గ్రామ పెద్దలు విడిసి అధ్యక్షులు కూర్మారాజు, ముదిరాజ్ సంగం సభ్యులు కరోల రాజయ్య, మచ్కురి అశోక్, మక్కయ్య, తగిలేపల్లి అశోక్, పెద్ద హనుమంతు, వేముల రమేష్, మోహన్, గంగారాం, జల్లా సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**వేద న్యూస్, భూపాలపల్లి:**

జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ఆదేశాల మేరకు జాతీయ బిసి సంక్షేమ సంఘంలో పలువురికి నూతన జిల్లా బాధ్యతలు ఇచ్చినట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవికుమార్ పేర్కొన్నారు.కాగా జిల్లా ప్రధాన కార్యదర్శి నారగోని ఎల్లస్వామి గౌడ్,మహిళా అధ్యక్షురాలుగా ఎద్దు పుష్ప, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడుగా మద్దెల విజయ్ ను నియమించడం జరిగింది.కాగా తమ నియామకంకి సహకరించి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంత్రి రాకేష్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్గ కన్వీనర్ అమృత అశోక్,నాయకులు కుసుమ రాము,వంగ పళ్ళ రాజయ్య,సంగెం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ఇటీవల భారీ వర్షాల వల్ల ఏర్పడిన వరదల కారణంగా గోపాలపురం, సమ్మయ్య నగర్, ఇంజనీర్స్ కాలనీ లోని లోతట్టు ప్రాంతాల్లో నివాసాలు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాలకు తన వంతు సాయంగా సామాజిక బాధ్యతతో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అండ్ హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. దాదాపు 50 కుటుంబాలకు ఆమె సహాయం అందించి తనకు తోచినంతలో సాయం చేస్తున్నానని, తన పనిలో ఆత్మీయులు కూడా అందించారని ఏది సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వరదల కారణంగా నిరాశ్రయులు ఐన వారి పరిస్థితి దుర్భరంగా ఉందని దయగుణం ఉన్న వారు వారికి తోచిన విధంగా సాయం అందించాలని కోరారు. గతంలో కూడా వందకు పైగా వరద బాధిత కుటుంబాలకు సాయం అందించారు.

## ఆటో, ద్విచక్రవాహనం ఢీ..ఒకరు మృతి



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామ సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద శనివారం సాయంత్రం ఆటో ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ఆటో లోని ఒక వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి రెండు కాల్లు విరిగిపోయాయని ఆటో డ్రైవర్ కు ప్రయాణికులకు రక్తగాయలు అయినట్టు స్థానికులు తెలిపారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

# లైన్స్ క్లబ్ రుద్రూర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని చిక్కడపల్లి గ్రామంలో శనివారం ఉదయం 9:00 గంటల నుంచి 12:00 గంటల వరకు ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరాన్ని లైన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 82 మంది రోగులకు దంతా మరియు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు కంటి చుక్కల మందులు టూత్ పేస్టులు నొప్పుల మందులు ఇవ్వడం జరిగింది. ఇందులో 11 మంది కి కంటి ఆపరేషన్ నిమిత్తం లైన్స్ కంటి ఆసుపత్రి బోధన్ కు రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లబ్ కార్యదర్శి లైన్ గుండూరు ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ చిక్కడపల్లి గ్రామంలో హెల్త్ హెల్త్ క్యాంప్ నిర్వహించుటకు సహకరించిన క్లబ్ సభ్యులు లయన్ రమేష్ లయన్ మల్లేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్స్ కంటి ఆసుపత్రి వారికి మరియు దంత నిపుణులకు కూడా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్ పహాడే, లయన్ మాచకూరి రమేష్, లయన్ పార్వతీ ప్రశాంత్ లయన్ మల్లేష్, మరియు విడిసి అధ్యక్షులు కూర్మారాజు, ముదిరాజ్ సంగం సభ్యులు కరోల రాజయ్య, మచ్కురి అశోక్, మక్కయ్య, తగిలేపల్లి అశోక్, పెద్ద హనుమంతు, వేముల రమేష్, మోహన్, గంగారాం, జల్లా సాయిలు క్యాంప్ ఇన్చార్ హన్మంత్ రావు, కంటి నిపుణులు అజయ్, లైఫ్ కేర్ ఆసుపత్రి దంత నిపుణులు ఇర్ఫాన్ అలీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వేద న్యూస్,వేములవాడ:**

రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# అవిశ్రాంత లక్ష్య సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి



**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**
**- మండల కేంద్రంలో సీఎం జన్మదిన వేడుకలు**

**వేద న్యూస్,శాయంపేట:**

ఎన్ని అవరోధాలు ఎదురైనా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం జడ్పిటిసి స్థాయి నుంచి సీఎం పీఠాన్ని అధిరోహించిన లక్ష్యసాదకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం సీఎం జన్మదిన సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిపక్షాలు ప్రభుత్వం కూలిపోవాలని ఎన్ని కుట్రలు చేసినా, సీనియర్ లు అయిన తన సహచర మంత్రులకు స్వేచ్ఛనిచ్చి, సమన్వయం చేసు కుంటూ రెండేళ్లుగా పాలన కొనసాగిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో రెండు వేల కోట్ల రుణమాఫీ చేశారని, వరి వేస్తే ఉరే అన్న గత ప్రభుత్వ ప్రకటనలను పక్కనపెట్టి, వరి పండించిన రైతులకు ఐదు వందల బోనస్ తో సహా చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది వారు కొనియాడారు. క్రమక్రమంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఓ పక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమానికి పాటుపడుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ ఈ రాష్ట్రానికి మరో పది ఏళ్లు సేవలందించాలని ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు చల్ల చక్రపాణి, శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారెపల్లి రాజేందర్, వైనాల కుమారస్వామి, కృష్ణమూర్తి ,రఘుపతి రెడ్డి, నిమ్మల రమేష్ ,మామిడిపల్లి సాంబయ్య, వీరన్న, రాజు, చిరంజీవి, పైడి ,కుమారస్వామి ,మధుసూదన్ ,వరదరాజు, సుధాకర్ రెడ్డి, పత్తి శీను, సుకుమార్ ,సదయ్య ,రవి ,నాగరాజు,రమేష్ రజనీ కాంత్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ



**వేద న్యూస్ ,శాయంపేట:**

గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణలు అందించడం ద్వారా ఉపాధి కలుగుతుందని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. శనివారం రోజున ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారులసంఘం ఆధ్వర్యంలో శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో సిస్టర్ సహాయ మాట్లాడుతూ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ బాల్యవివాహాల నిర్మూలన కొరకు ,బాలల అక్రమ రవాణా నిర్మూలన కొరకు ,మహిళా సాధికారత కొరకు పనిచేస్తుందని దీనిలో ఉద్దేశం మహిళలకు ఉపాధి మార్గాలని కల్పించడానికి నైపుణ్య శిక్షణ అందించడం అనేది సంస్థ యొక్క ప్రాథమిక ఉద్దేశమని వారు తెలిపారు.ఈ సందర్భంగా టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించి ఉచితంగా సామాగ్రిని అందించారు.అలాగే మహిళ సాధికారితను పెంపొందించుకోవాలి అనిఅక్కల రమేష్ ఎంఐఎస్ ఆఫీసర్ మాట్లాడారు.ఈ యొక్క ట్రైనింగ్ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకొని దీని ద్వారా జరిగింది.ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. దీని ద్వారా కుటుంబ పోషణ కొరకై వ్యవసాయ సాగులో భారం పడకుండా ఉండడం కొరకై మహిళ సాధికారతను పెంపొందించుకొని జీవన మనుగడను సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం నందు సంస్థ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్లు భక్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, కోఆర్డినేటర్ కుమార్ రవికుమార్, ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారులసంఘం పి యు మేనేజర్ మానస ,క్షేత్ర సిబ్బంది తారాల తిరుపతి, బిసిఐ రైతు చిట్టి రెడ్డి ముకుంద రెడ్డి, మాందాడి రాజు , తదితరులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# బిగ్ హార్ట్స్!.రూ. 10 వేల కోట్ల విరాళం..!

## – అంబానీ, అదానీ, నాడార్ దాతృత్వం సంచలనం






**వేద న్యూస్, డెస్క్:**

భారతదేశంలో అత్యంత సంపాదించే వారిలో ముందుగా అంబానీ, అదానీ, టాటా, బిర్లా కంపెనీలు ఉంటాయని చెప్పొచ్చు. అయితే వీరు సంపాదించే వాటిల్లో నుంచి విరాళాలకు కూడా కేటాయిస్తారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధి ఇలాంటి వాటి కోసం తరచుగా డొనేట్ చేస్తూనే ఉంటారు. మరి ఏడాది వ్యవధిలో.. బిలియనీర్లు తమ సంపదలో వేటి కోసం ఎంత వెచ్చించారో ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవల భారతదేశంలోని అత్యంత ధనవంతులు.. వారి విరాళాలకు సంబంధించి.. ది ఎడెలిగివ్ అండ్ హురూన్ ఇండియా ఫిలాంత్రపీ లిస్ట్ విడుదల చేసింది. ఇక్కడ మొత్తంగా 191 మంది.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో అంటే 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 మధ్య రూ. 10,380 కోట్లు డొనేట్ చేశారు. ఇక్కడ వేర్వేరు అవసరాల కోసం దీనిని వెచ్చించారు. మూడేళ్ల కిందటితో పోలిస్తే ఈ విరాళం 85 శాతం ఎక్కువ కావడం విశేషం. కొందరు వేల కోట్లు దానం చేస్తే.. కొందరు వందల కోట్లు.. మరికొందరు తమకు తోచినంత విరాళంగా ఇచ్చారు. అయితే ఇక్కడ మొత్తంగా చూస్తే.. విరాళం అనేది ఎడ్యుకేషన్ (విద్య) సెక్టార్‌కు ఎక్కువగా వచ్చింది. ఆ తర్వాతి స్థానాల్లో ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్), సామాజిక అభివృద్ధి వంటివి ఉన్నాయి. ఇక్కడ విరాళం అనేది నేరుగా డబ్బు అందించినవి ఉన్నాయి.. ఇతర రూపాల్లో వెచ్చించినవి కూడా ఉన్నాయి. ఏడాది వ్యవధిలో కనీసం రూ. 5 కోట్లకుపైగా విరాళం అందించిన వారికి ఈ లిస్టులో ఎడెల్‌గివ్, హురూన్ చోటు కల్పించాయి. వీరందరిలో టాప్ మోస్ట్ డోనార్‌గా శివ్ నాడార్ అండ్ ఫ్యామిలీ ఉంది. గత ఐదేళ్లలో నాలుగోసారి వీరు టాప్‌లో నిలిచారు. మొత్తంగా రూ. 2708 కోట్లు డొనేట్ చేశారు. ఇక్కడ రోజుకు సగటున చూస్తే రూ. 7.40 కోట్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే 26 శాతం విరాళం పెరిగింది. రెండో స్థానంలో ముకేశ్ అంబానీ రూ. 626 కోట్లతో రెండో స్థానంలో ఉన్నారు. ఇది గతేడాదితో పోలిస్తే 54 శాతం పెరిగింది. తర్వాత రూ. 446 కోట్లతో బజాజ్ ఫ్యామిలీ ఉంది. ఇక్కడ శివ్ నాడార్ విరాళం అంతకుముందుతో చూస్తే రూ. 555 కోట్లు పెరిగింది. ముకేశ్ అంబానీ ఈసారి అదనంగా రూ. 219 కోట్లు డొనేట్ చేశారు. హిందుజా ఫ్యామిలీ రూ. 179 కోట్లు ఎక్కువగా విరాళం అందించింది. ఇక్కడ టాప్– 3 డోనార్లలో చూస్తే.. శివ్ నాడార్, ముకేశ్ అంబానీది చూస్తే పూర్తిగా ఎడ్యుకేషన్‌కే వెచ్చించారు. మొత్తం విరాళంలో ఎడ్యుకేషన్ సెక్టార్‌కు వచ్చిన విరాళం రూ. 2,392 కోట్లు. మొత్తం 107 మంది రూ. 5 కోట్లకుపైగా డొనేట్ చేశారు. హిందుజా ఫ్యామిలీ మాత్రం పూర్తిగా ఆరోగ్య సంరక్షణ విభాగానికి కేటాయించింది. ఇక్కడ మొత్తం 89 డొనేషన్లు రాగా.. ఈ మొత్తం రూ. 971 కోట్లతో రెండో స్థానంలో ఉంది. బజాజ్ ఫ్యామిలీ కూడా ఇక్కడ రూ. 148 కోట్లు వెచ్చించింది. అదానీ కుటుంబం రూ. 386 కోట్ల విరాళం అందించగా.. ఎక్కువగా విద్య కోసమే కేటాయించింది. ఇతర విభాగాల వారీగా చూస్తే.. ముకేశ్ అంబానీ కుటుంబం రూ. 171 కోట్లు.. పర్యావరణం, సుస్థిరాభివృద్ధి కోసం కేటాయించింది. ఆర్ట్స్, కల్చర్, హెరిటేజ్ విభాగంలో రూ. 309 కోట్ల డొనేషన్ వచ్చింది. ఇక్కడ నంద్‌లాల్ రుంగ్తా అండ్ ఫ్యామిలీ నుంచి ఎక్కువగా ఉంది. రూరల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో రూ. 301 కోట్ల విరాళం అందింది. ఇక్కడ టాప్ డోనార్‌గా హిందుజా ఫ్యామిలీ ఉంది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగానికి రూ. 214 కోట్లు రాగా.. నందన్ నీలేకని రూ. 171 కోట్లు ఇచ్చారు. ఎకోసిస్టమ్ బిల్డింగ్ సెక్టార్‌లో రూ. 193 కోట్ల విరాళంలో నందన్ నీలేకని రూ. 169 కోట్లు ఇచ్చారు. స్పోర్ట్స్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో రూ. 158 కోట్ల డొనేషన్లు రాగా.. ఇక్కడ అంబానీ ఫ్యామిలీ రూ. 127 కోట్లు ఇచ్చింది. హైలెట్స్ ఒకసారి చూస్తే.. ఈ ఉదారవాదుల లిస్టులో 24 మంది మహిళలు ఉన్నారు. వీరిలో రోహిణీ నీలేకని (66) రూ. 204 కోట్లతో టాప్‌లో నిలిచారు. వీరిలో టాప్– 25 గత మూడేళ్ల వ్యవధిలో రూ. 50 వేల కోట్లకుపైగా డొనేట్ చేశారు. జెరోధా కో ఫౌండర్ నిఖిల్ కామత్ (39) వరుసగా నాలుగో సారి యంగెస్ట్ ఫిలాంత్రపిస్ట్‌గా నిలిచారు.

# బట్టర్‌ఫ్లై, మాత్‌ల సెర్చింగ్


**వేద న్యూస్, వరంగల్:**

తెలంగాణలో తొలిసారి బట్టర్ ఫ్లై, మాత్‌ల సర్వేను చేపట్టారు. అటవీశాఖ అధికారులతో కలిసి దట్ట మైన అటవీ ప్రాంతంలో ఉదయం, సాయంత్ర వేళల్లో వాటి సంచారాని పర్యావరణ నిపుణులు పరిశీలించారు. బట్టర్ ఫ్లై, మాత్ సర్వే–2025 లో భాగంగా అభయారణ్యం, తాడ్వాయి, గోవిందరావు పేట, ఏటూరునాగారం మండలాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. పర్యావరణ వేత్తలు, వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి మేడారం, జలగ లంచ, లక్నవరం, పికాక్ గుట్ట, చింతలమోరీతో పాటు మరో ఎనిమిది ప్రాంతాల్లో సభ్యులు కాలినడక తిరిగి సీతాకోక చిలుకలను కెమెరాల్లో బంధించారు. మొత్తం 145 రకాల సీతాకోక చిలుకలను, మాత్‌లను గుర్తించినట్లు తెలుస్తున్నది. డీఎస్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్త చిత్ర శంకర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు (ఔల్స్) నాగేశ్వరరావు, శ్యాం సుందర్, రవిబాబు, పలు రాష్ట్రాలకు చెందిన 35 మంది నిపుణులు మొత్తం 53 మంది సర్వేలో పాల్గొన్నారు.

# జిల్లా మంత్రులెక్కడ?

సీకేఎం, ఎంజీఎం ను విజిట్ చేయండి" అని అన్నారు.

**– టైం పాస్ కోసం పర్యటన చేయట్లే**

"బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇంటర్నల్ గా చేయాల్సింది చేశా. ఇప్పుడు ప్రజల కోసం చేయాల్సింది చేస్తున్నా. అప్పుడు, ఇప్పుడు తెలంగాణ కోసమే పనిచేశా, చేస్తున్నా. కేంద్రంలో బీజేపీ మూడు సార్లు గెలిచింది. కాంగ్రెస్ గెలిచి రెండేళ్లు అయ్యింది. బీఆర్ఎస్ హయాంలో సమస్యలు తీరాక ఇప్పుడు తీరకపోతే ఏంటీ పరిస్థితి? ఇప్పుడు ఓట్లు లేవు. ఓట్ల కోసం రాలేదు. రాజకీయాల కోసం కాదు, సమస్యలు తెలుసుకునేందుకు వచ్చాను. మా జనం బాట కు సంబంధించి 5 జిల్లాలకు కలిపి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ విడుదల చేస్తామన్నారు. 5 జిల్లాల్లో మా దృష్టికి వచ్చిన సమస్యలు వాటిలో పరిష్కారమైనవి 5 జిల్లాల వారీగా రిపోర్ట్ విడుదల చేస్తామన్నారు. పిల్లలను వదిలేసి నేను టైమ్ పాస్ కోసం ఈ పర్యటన చేయటం లేదు. తెచ్చుకున్న తెలంగాణలో సమస్యలు పరిష్కారం కావటం లేదు. కొడంగల్–నారాయణ పేట్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వాసితులకు మా పర్యటన తర్వాతే మేలు జరిగింది. అంతకుముందు వారికి ఎకరాకు రూ. 9 లక్షలు ఇస్తే...మేము వెళ్లిన మరుసటి రోజే ఎకరాకు రూ. 20 లక్షలు ఇచ్చారు. మా పర్యటన ద్వారా అక్కడి ప్రజలకు మేలు జరిగిందని నమ్ముతున్నాను" అని కవిత వెల్లడించారు. "నా పర్యటనల ద్వారా ప్రజలకు పైసా మేలు జరిగిన నా జన్మ ధన్యమైనట్లే " అని కవిత స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డి ఒత్తిడిలో ఉన్నారు..

## – ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోంది: బీజేపీ ఎంపీ లక్ష్మణ్
## – కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీపై నిందలాజ్యం ఎందుకు?"

డెస్క్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవర్తనలో ఒత్తిడి, ఆందోళన, ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీపై ఆరోపణలు మోపడం దురుద్దేశపూరితమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనే వాస్తవం ప్రజలకు అర్థమయ్యే సమయంలో, దృష్టి మళ్లించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా బీజేపీపై బురద జల్లడం ఎందుకు?" అని లక్ష్మణ్ ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం హామీపై రేవంత్ రెడ్డిని నిలదీశారు. "బీహార్‌లో మీ మిత్రుడు తేజస్వీ యాదవ్ కూడా ఇదే హామీ ఇచ్చాడు. ఏడు కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో ఆ హామీ అమలు సాధ్యమా? హామీ ఇవ్వడం సులువు%ౌ% అమలు చేయడం కష్టమని ప్రజలు గుర్తించారు" అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రజలకు ఏమి బహుమతి ఇస్తారో ముందుగా చెప్పాలని లక్ష్మణ్ సవాలు విసిరారు. "ప్రజలకు గిఫ్ట్ కావాలి. మాటలు కాదు, అమలు కావాలి" అని చెప్పారు. గతంలో కాంగ్రెస్%–%బీఆర్ఎస్ చెట్టాపట్టాలేసుకుని అధికారాన్ని పంచుకున్నాయన్న ఆరోపణలు మరోసారి ఉటంకించారు. "20 శాతం ఓట్ల కోసం దిగజారిన మాటలు మాట్లాడితే, మిగతా 80 శాతం ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం" అని తీవ్రంగా మండిపడ్డారు. పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ఎదుగుదలకు కాంగ్రెస్ కారణమని ఆరోపిస్తూ, "పాముకు పాలు పోసి పెంచినట్లు, కాంగ్రెస్ ఇచ్చిన అవకాశంతో మజ్లిస్ ఈరోజు విషసర్పంలా మారింది" అని విమర్శించారు. రాజకీయ దాడులు, ఆరోపణలు వేడెక్కుతున్న ఈ సమయంలో బీజేపీ చేసిన ఈ వ్యాఖ్యలు ఉపఎన్నిక వేడి మరింత పెంచాయి.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## – మండల కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం




**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ఆ పార్టీ లీడర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా మండల కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శనివారం సైతం జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లీడర్లు, కార్యకర్తలు ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ క్రమంలోనే ఓ సెలూన్ షాపులో హెయిర్ కటింగ్ చేస్తూ..ఎల్కతుర్తి ఏఎంసీ చైర్మన్ సుకినె సంతాజీ యువకుడి ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్ర కృష్ణమూర్తికి నివాళి




**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వజ్ర కృష్ణమూర్తి గుండెపోటుతో మృతి చెందగా, ఆయన భౌతిక కాయానికి జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు కృష్ణమూర్తి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ కృష్ణమూర్తి సర్పంచ్‌గా ఉన్న సమయంలో అందరితో కలివడిగా ఉంటూ.. గ్రామ సమస్యలను పరిష్క రించడంలో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. పార్టీ ఏదైనాప్పటికీ కూడా అందరితో సోదర భావంగా ఉండేవారని పేర్కొన్నారు. కృష్ణమూర్తి అకాల మరణం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను మనోధైర్యంగా ఉండవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సదానందం,కుమార్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకేం..ఇంకేం..ఇంకేం..కావాలి!

## – విజయ్‌ను పెళ్లి చేసుకుంటా: రష్మిక




**వేద న్యూస్, డెస్క్:**

టాలీవుడ్ లవ్‌బర్డ్స్‌గా పేరుగాంచిన యంగ్ హీరో విజయ్ దేవరకొండ , నేషనల్ క్రష్ రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఇటీవలే వీరి నిశ్చితార్థం కూడా జరిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఇంతలోనే వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు మరో వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ పెళ్లి వార్తల వేళ రష్మిక ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రష్మిక ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అభిమానులతో సరదాగా ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ అభిమాని 'మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు..? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు..?' అని ప్రశ్నించారు. దీనికి రష్మిక స్పందిస్తూ.. 'యానిమేటర్ నరుటోతో డేట్ చేస్తాను. పెళ్లి విజయ్‌ని చేసుకుంటా' అంటూ సమాధానం ఇచ్చింది. రష్మిక సమాధానంతో అక్కడున్న వారంతా గట్టిగా అరుస్తూ.. కంగ్రాట్స్ చెప్పారు. ప్రస్తుతం రష్మిక కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు వీరి వివాహం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్నట్లు టాక్. మరోవైపు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే.

# వర్షంతో మ్యాచ్ రద్దు

## – టీమిండియాకు సిరీస్!



**వేద న్యూస్, డెస్క్:**

ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది.

వేద న్యూస్

ఆదివారం నవంబర్ 09, 2025

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అలవాల ధర్మయ్య, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పుట్టినరోజు వేడుకలు శనివారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేస్తున్న మంచి పనులకు ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి రుణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలుపరచినందుకు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కార్యదర్శి అలువాల ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,వేముల రమేష్, అల్వాల వెంకటేష్, రమేష్, నేరెళ్ల మునీందర్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## జన్మనిచ్చిన తల్లిని హతమార్చిన కసాయి కొడుకు..!

**వేద న్యూస్, టేక్మాల్ :**

రోజురోజుకు సమాజంలో మానవత్వం మంట కలుస్తుందనడానికి ఇదొక నిదర్శనం. మద్యం మత్తులో ఏకంగా కన్న తల్లినే కుమారుడు హత్య చేసిన సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వేల్పుగొండ గ్రామానికి చెందిన మోహన గారి సత్యమ్మ(60) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేది. అతని కుమారుడు సుదర్శన్ (44) మద్యానికి బానిసై రోజు మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండేవాడు. సుదర్శన్ మద్యానికి బానిస కావడం.. తరుచూ గొడవ పడుతుండటంతో ఆయన భార్య, పిల్లలతో కలిసి గత నాలుగేళ్ల క్రితమే పుట్టింటికి వెళ్లిపోయింది. నిత్యం మద్యం సేవించి రావడం.. తల్లిని డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి మద్యం మత్తులో తల్లితో గొడవ పడ్డాడు. తల్లి పేరు మీద ఉన్న భూమి తన పేరుపై మార్చడం లేదన్న ఉద్దేశంతో రోకలి బండతో తల్లిపై విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేసినట్లు తెలిసింది. మా అమ్మ చనిపోయింది అంటూ అందరిని నమ్మించే ప్రయత్నం చేశాడు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సత్యమ్మ మృతదేహం పడి ఉండడంతో స్థానికులు, బంధువులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. తల్లి పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద మార్చమని అడిగితే తల్లి నిరాకరించడంతో ఈ హత్యకు పూనుకున్నట్లు తెలిసింది. కూతుళ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై రాజేష్ తెలిపారు. సత్యమ్మకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



## డయల్ 100ను వినియోగించుకోవాలి



**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల పై ఏదైనా ఆపద వచ్చినప్పుడు డయల్ 100 వినియోగించుకోవాలి అలాగే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారు విధిగా హెల్మెట్ ధరించాలి మద్యం తాగి వాహనం నడపరాదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే పదివేల వరకు జరిమానా మరియు జైలు శిక్ష పడుతుంది కాబట్టి ఎవరు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని సూచించారు. మొబైల్ ఫోన్ పోయినట్లయితే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోను గుర్తించవచ్చు. సోషల్ మీడియా ఫేస్బుక్ , టెలిగ్రాం, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లలో తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఫోటోలు ఇవ్వకూడదు అని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజయ్య, బాల్ రెడ్డి, కానిస్టేబుల్ రాజేందర్ కొమురయ్య లు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేద న్యూస్, చొప్పదండి :**

ధర్మారం మండలంలోని పెరకపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, పలువురు డైరెక్టర్లు దీటీ శ్రీనివాస్, భారత స్వామి సాయిరి కుమార్ , మోర కొమురయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, నాయకులు శంకరయ్య, స్వామి, దేవి రమణ, శ్రీనివాస్, వేణు, హనుమంత రెడ్డి, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, రాంబాబు, రఫీ, మల్లేశం, శ్రీనివాస్, సత్తన్న సదయ్య, రాకేష్, రమేష్, లక్మన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్‌ను కలిసిన తోటపల్లి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు



**గుమ్మలక్ష్మీపురం మండలం**

కేంద్రంలో గల టీడీపీ క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరినిగరుగుబిల్లి మండలం తోటపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండరామ స్వామి దేవస్థానాల ట్రస్ట్ చైర్మన్ మరియు సభ్యులుగా నూతనంగా ఎన్నుకోబడిన మార్కొండ.పకీరునాయుడు,రెడ్డి.రాజేశ్వరి ,సంబంగి. పకీరునాయుడు, గరుగు బిల్లి.మీనా,వావిలపల్లి.పద్మజ, ముత్కచర్ల.ఆరిక.జానకి, బొమ్మాలి సుభాషిని,భగవాన్ వరప్రసాద్ మిశ్రో, శ్రిస్టు.లక్ష్మి,మరడాన. కృష్ణం నాయుడు, వర్జుల.వెంకట అప్పలాచార్యులు (అర్చక ఎక్స్అఫీషియో మెంబర్) లు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు.కలియుగ దైవమైన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైవున్న తోటపల్లి దేవస్థానం అభివృద్ధికి సభ్యులంతా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం స్ఫూర్తిదాయకం

**వేద న్యూస్, హనుమకొండ :**

బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయ సమ సమాజాన్ని ఆచరణలో నిరూపించిన రష్యన్ అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో ఎంతో ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో మతోన్మాదం యుద్ధోన్మాదం ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో వల్లేపు ఉపేందర్ రెడ్డి అన్నారు.శనివారం ఎంసిపిఐ(యూ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవ 108వ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద పాసిజంనకు వ్యతిరేకంగా కామ్రేడ్ దామరకొండ రమేష్ అధ్యక్షతన భద్రకాళి కాలని ములుగు రోడ్డులో ఉన్న కర్ర రాజి రెడ్డి నివాసంలో సమావేశం జరుగగా దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడారు. సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు నిరంకుషత్వ నియంతృత్వ పాలనలకు ప్రత్యామ్నాయంగా కార్మిక రాజ్యాన్ని స్థాపించి శ్రామికులకు అండగా నిలిచిన రష్యన్ విప్లవం ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిందని సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించే భూ పంపిణీ, కార్మిక, మహిళా హక్కులను సంపదలను అందరికీ సమానంగా దక్కేలా చేసి సమ సమాజం వైపు అడుగులు వేసి వేగుచుక్కలా నిలిచిందని అన్నారు. వివిధ ప్రాంతాలుగా విడిపోయి ఉన్న రష్యాను ఐక్యం చేసి శాంతిని నెలకొల్పి సోషలిస్టు రష్యాగా ఏర్పడి ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో ప్రపంచంలో పెరిగిపోతున్న యుద్ధోన్మాదానికి సామ్రాజ్యవాద నియతృత్వానికి మతోన్మాద దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా శ్రామికులంతా ఐక్యంగా ఎర్ర జెండా పట్టుకుని పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దేశంలోని పెట్టుబడుదారి మతోన్మాద దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా నిలబడి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే విధంగా కృషి జరగాలని ఎం సి పి ఐ (యు) ప్రయత్నిస్తున్నదని ఈక్రమం దారులు చీలి ఉన్న కమ్యూనిస్టులను ఒక్కటి చేసేందుకు దేశంలోని కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుపుతున్నదని అన్నారు. వర్గ సామాజిక జెమిలి పోరాటాలను ఉదృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని అన్నారు. అందులో భాగంగానే ఈనెల ఏడు నుంచి 17 వరకు అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద దోపిడీ విధానాలను నిరసిస్తూ సభలు సమావేశాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర రాజి రెడ్డి, చీపురు ఓదయ్య,జిల్లా కమిటీ సభ్యులు కుసం బుచ్చయ్య , కూతురు ఇంద్ర రెడ్డి, మంద భద్రయ్య.బలుగురి రాజేశ్వర్ రావు పార్టీ సభ్యులు కర్ర మనోహదర , కర్ర సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఏసీపీ నరసింహారావు**

**వేద న్యూస్, హనుమకొండ :**

ఈనెల 10వ తేదీ నుండి జేఎన్ఎస్ స్టేడియంలో అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న అభ్యర్థుల ఉద్దేశించి ఏసిపి నరసింహారావు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఈ ఉద్యోగాల ఎంపిక ఆర్మీ రిక్రూట్మెంట్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో చాలా పారదర్శకంగా జరుగుతుంది. ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకునే దళారుల మాటలు విని మోసపోవద్దు అని, అటువంటివారు ఎవరైనా మీకు తెలిస్తే వెంటనే డయల్ 100 కాల్ చేసి పోలీసు తెలపాలని సూచించారు. ఈ నెల తేది 10 తారీకు నుండి 23 వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతున్న సందర్భంగా ప్రతిరోజు గ్రౌండ్లో వాకింగ్ మరియు ఇతర స్పోర్ట్స్ ప్రాక్టీస్ చేసే వారికి లోపలికి అనుమతి ఉండదు కావున పోలీసు వారికి సహకరించాలని కోరారు.



## రామ్‌కో సిమెంట్ కంటే కిషన్..రేవంత్ బంధం దృఢం

**- జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ వ్యంగ్యం**



**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సమీపిస్తున్న వేళ రాజకీయ వ్యాఖ్యలు మరింత కఠినంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య ఉన్న సంబంధాలను ఎద్దేవా చేస్తూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆగ్రహ వ్యాఖ్యలు చేశారు. రామ్‌కో సిమెంట్ కంటే బలమైన బంధం వీరిద్దరిది అని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన బాల్క సుమన్, “కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పెద్దమ్మ - చిన్నమ్మల కొడుకుల్లా ఉంటారు. బీజేపీ సీఎంకు దొరకని అపాయింట్‌మెంట్ రేవంత్‌కు దొరుకుతుంది. బీజేపీ ఎంపీలతో రేవంత్‌కు ఉన్న సన్నిహిత్యం అందరికీ తెలుసు” అని వ్యాఖ్యానించారు. టీడీపీ కాలంలోనే రేవంత్ - కిషన్‌ల మధ్య సంబంధాలు గాఢమైయ్యాయని అన్నారు. బీజేపీ ఎంపీలు రేవంత్ కోసం పని చేస్తున్నారని ఆరోపించిన సుమన్, “బండి సంజయ్ తెలంగాణలో రేవంత్‌కు సహాయ మంత్రి వంటివారు. బీజేపీ ఎంపీలు మెంబర్ ఆఫ్ రేవంత్ రెడ్డిలా మారిపోయారు” అని వ్యంగ్యాస్త్రాలు వేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంపై కూడా సుమన్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ తొమ్మిది రోజులు గల్లీగల్లీ తిరుగుతున్నారంటే ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భాష, ప్రవర్తన చూస్తుంటే ఓటమి అవశ్యమని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించిన బాల్క సుమన్, “ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ ఇళ్లపై పోలీసులు రైడ్లు చేశారు. జూబ్లీహిల్స్ పరిధిలో వారి ఇళ్లు లేకపోయినా టార్గెట్ చేశారు. ఎలాంటి సాక్ష్యం లభించలేదని పోలీసులు చెప్పినా, డ్రామా కొనసాగిస్తున్నారు” అని మండిపడ్డారు. కాంగ్రెస్-బీజేపీ కలిసిపోయి పోటీ చేస్తున్న ఉపఎన్నిక ఇదేనని సుమన్ ఆరోపించారు. “జూబ్లీహిల్స్‌లో కుక్కర్లు పంచుతూ, గూగుల్ పే%-%ఫోన్ పే చేస్తామని ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఎన్నికల కమిషన్, పోలీసులు అధికార పార్టీ ఏజెంట్లలా పనిచేస్తున్నారు. బైండోవర్ చేసిన 140 మందిని ఎన్నికల రోజు బయటకు రానివ్వద్దని కోరుతున్నా” అని అన్నారు. పోలీసులు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇది ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయ శైలిని గుర్తుకు తెస్తోందని వ్యాఖ్యానించిన బాల్క సుమన్, చట్టపరమైన నైతికతకు విరుద్ధంగా పని చేయవద్దని అధికారులకు సూచించారు.

## కానిస్టేబుల్ ఆత్మహత్య

వేద న్యూస్ హైదరాబాద్ :

ఉప్పల్ పరిధిలో కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలం సృష్టించింది. మల్లికార్జున నగర్ ప్రాంతంలో నివసిస్తున్న శ్రీకాంత్(42).. ఫిలింనగర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ఏడాది అక్టోబర్ 23వ తేదీ నుంచి విధులకు హాజరు కావడం లేదు. ఇవాళ తన ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రీకాంత్ 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

వేద న్యూస్

ఆదివారం నవంబర్ 09, 2025

# అజయ్ కొత్త ప్రాజెక్ట్

## – 'మంగళవారం' దర్శకుడి నెక్స్ట్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్..



**వేద న్యూస్, డెస్క్:**

'ఆర్‌ఎక్స్ 100', 'మహాసముద్రం', 'మంగళవారం'%ో% చేసింది మూడు సినిమాలే అయినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ దర్శకులలో అజయ్ భూపతి ఒకరు. మొదటి సినిమా 'ఆర్‌ఎక్స్ 100'తో సూపర్ హిట్ కొట్టి అంచనాలు పెంచిన అజయ్, ఆ తర్వాత 'మహాసముద్రం'తో నిరాశపరిచాడు. అయితే, రీసెంట్‌గా 'మంగళవారం'తో తిరిగి ఫామ్‌లోకి వచ్చి, తన ఖాతాలో మరో క్రేజీ హిట్‌ను వేసుకున్నారు. అయితే 'మంగళవారం' విడుదలై దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, అజయ్ భూపతి తన తదుపరి ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించలేదు. దీంతో ఆయన తర్వాతి సినిమా ఏంటనే ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది. ఈ నేపథ్యంలోనే, చాలా రోజుల తర్వాత తన తదుపరి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయబోతున్నట్లు అజయ్ భూపతి ప్రకటించారు. ఆయన నాల్గవ చిత్రానికి సంబంధించిన ఈ ప్రాజెక్ట్‌కు 4' అనే వర్కింగ్ టైటిల్‌ను సూచించారు. ఈ4' ప్రాజెక్ట్‌కు విషయంపై సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జియో.. ఎయిర్‌టెల్ ...2 కంపెనీల ప్రీపెయిడ్ ప్లాన్ వివరాలివే

**వేద న్యూస్, డెస్క్:**

మీకు ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ప్రీపెయిడ్ సిమ్‌తో కూడిన డ్యూయల్ సిమ్ ఫోన్ ఉంటే? రీఛార్జ్ చేస్తున్నప్పుడు ఎయిర్‌టెల్, జియో మధ్య ఏది ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుందో మీరు ఆలోచించాలి. రెండు కంపెనీలు ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం రూ. 299 రీఛార్జ్ ప్లాన్‌లను కలిగి ఉన్నాయి. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ఏ కంపెనీ జియో లేదా ఎయిర్‌టెల్ రూ. 299 కి ఎక్కువ డేటాను అందిస్తుంది?299 రూపాయల రిలయన్స్ జియో ప్లాన్‌ను కొనుగోలు చేస్తే మీకు రోజుకు 1.5 జీబీ హై స్పీడ్ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్, కంపెనీ నుండి రోజుకు 100 ఎస్‌ఎంఎస్‌లు లభిస్తాయి.

**ప్లాన్ చెల్లుబాటు:**

ఇది రిలయన్స్ జియో నుండి 28 రోజుల చెల్లుబాటుతో కూడిన రూ. 299 జియో ప్రీపెయిడ్ ప్లాన్. 28 రోజుల చెల్లుబాటు, 1.5 రోజువారీ డేటాతో ఈ ప్లాన్ మొత్తం 42 హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ జియో టీవీ, జియో ఏఐ క్లౌడ్ యాక్సెస్‌తో సహా అదనపు ప్రయో జనాలను కూడా అంది స్తుంది.




ఎయిర్‌టెల్ 299 ప్లాన్ **వివరాలు:**

మరోవైపు ఎయిర్‌టెల్ మీకు రూ.299కి రోజుకు 1 జీబీ హై స్పీడ్ డేటాను మాత్రమే అందిస్తుంది. ఈ ప్లాన్‌తో పాటు మీకు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్‌ఎంఎస్ లు లభిస్తాయి.

**ప్లాన్ చెల్లుబాటు:**

జియో లాగానే, ఈ ప్లాన్ కూడా వినియోగదారునికి 28 రోజుల చెల్లుబాటును అందిస్తుంది. 28 రోజుల చెల్లుబాటు, 1 జీబీ రోజువారీ డేటాతో ఈ ప్లాన్ మొత్తం 28 జీబీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది.

తేడా ఏంటి?

ఎయిర్‌టెల్, జియో ప్లాన్‌ల ధరలు ఒకేలా ఉన్నప్పటికీ, అందించే సమాచారంలో గణనీయమైన తేడాలు ఉన్నాయి. జియో ప్రీపెయిడ్ వినియోగదారులకు 42 జీబీ డేటాను అందిస్తోంది. అదే ఎయిర్‌టెల్ 28 జీబీ మాత్రమే అందిస్తోంది. అంటే ఎయిర్‌టెల్ 14 జీబీ తక్కువ డేటాను అందిస్తుంది.

# పాన్‌కార్డ్ హోల్డర్స్ అలర్ట్

## – కేంద్రం హెచ్చరిక




**వేద న్యూస్, డెస్క్:**

పాన్‌కార్డ్ హోల్డర్స్‌కి ఫ్యూచర్‌లో వారికి ఆర్థిక లావాదేవీల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు విధించిన గడువు ఇప్పటికే ముగియడంతో, లింక్ చేయని పాన్ కార్డులు నిరుపయోగంగా మారే ప్రక్రియ వేగవంతమైంది. దీనివల్ల వారి ఆర్థిక లావాదేవీలన్నీ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉంది. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 139ఏఏ ప్రకారం ప్రతి ఒక్కరూ తమ పాన్‌కార్డును ఆధార్‌తో తప్పనిసరిగా అనుసంధానం చేయాలి. పన్ను ఎగవేతలను అరికట్టడం, నకిలీ పాన్ కార్డులను ఏరివేయడం, పారదర్శకమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ నిబంధనను తీసుకొచ్చింది. పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ, ఇంకా లక్షలాది మంది ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు. గడువు ముగిసిపోవడంతో, ఇప్పుడు వీటిని లింక్ చేసుకోవాలంటే తప్పనిసరిగా రూ.1000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పాన్‌కార్డ్ రద్దయితే మీరు చట్ట ప్రకారం పాన్ కార్డు లేని వ్యక్తిగానే పరిగణించబడతారు. ఫలితంగా మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయలేరు. మీకు రావాల్సిన పన్ను రిఫండ్లు నిలిచిపోతాయి. మీ జీతం, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ, ఇతర ఆదాయాలపై అధిక రేటుతో టీడీఎస్ కట్ అవుతుంది. రూ.50,000 మించిన బ్యాంకింగ్ లావాదేవీలు జరపడం కష్టమవుతుంది. కొత్తగా డీమ్యాట్ ఖాతా తెరవలేరు. ఆస్తుల క్రయవిక్రయాల్లో ఆటంకాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాహనాలు కొనడం లేదా అమ్మడం వంటి రిజిస్ట్రేషన్ ప్రక్రియలు నిలిచిపోతాయి. అయితే ఈ సమస్య నుంచి బయటపడేందుకు ఇంకా ఛాన్స్ ఉంది. రూ.1000 జరిమానా చెల్లించి, పాన్‌ను తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబంధనలను తేలికగా తీసుకోకుండా, వెంటనే మీ పాన్-ఆధార్ లింకింగ్ స్టేటస్‌ను చెక్ చేసుకోండి. ఒకవేళ లింక్ చేయకపోతే, వెంటనే చేయటం మంచిది.

# జురెల్ అజేయ శతకం




**వేద న్యూస్, డెస్క్:**

అనధికారిక టెస్టు సిరీస్‌లో భారత 'ఏ' జట్టు జోరు చూపిస్తోంది. తొలి మ్యాచ్‌లో భారీ విజయంతో ఆధిక్యంలో ఉన్న టీమిండియా రెండో మ్యాచ్‌లోనూ పట్టుబిగించింది. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్(127 నాటౌట్) రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీతో రెచ్చిపోగా.. కెప్టెన్ రిషభ్ పంత్(65 నాటౌట్) మెరుపు అర్ధ శతకంతో భారీ ఆధిక్యం సాధించింది టీమిండియా. రెండో ఇన్నింగ్స్‌ను 382-7వద్ద డిక్లేర్ చేసిన భారత్ విజయంపై ధీమాతో ఉండగా.. ఆట ముగిసేసరికి వికెట్ కోల్పోకుండా 25 పరుగులు చేసింది దక్షిణాఫ్రికా ఏ. చివరిదైన నాలుగో రోజు ప్రత్యర్థి బ్యాటర్లను చుట్టేస్తే పంత్ సేన సిరీస్ పట్టేయడం పక్కా. తొలి అనధికారిక టెస్టులో దక్షిణాఫ్రికా ఏకు షాకిచ్చిన భారత ఏ జట్టు రెండో మ్యాచ్‌ను గుప్పిట్లోకి తెచ్చుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ధ్రువ్ జురెల్ (132 నాటౌట్) సెంచరీతో కోలుకున్న టీమిండియా.. బౌలర్ల విజృంభణతో సఫారీలను 221కే కట్టడి చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో టాపార్డర్ విఫలమైనా.. 'నేనున్నా'గా అంటూ జురెల్ విధ్వంసక శతకంతో జట్టును మళ్లీ ఆదుకున్నాడు. 17 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడిన పంత్.. హర్ష్ దూబే(84) వికెట్ పడ్డాక బ్యాటింగ్ వచ్చి దంచేశాడు. జురెల్‌తో కలిసి స్కోర్‌బోర్డును ఉరికించిన పంత్.. సిక్సర్‌తో అర్ధ శతకం సాధించాడు. అప్పటికే ఆధిక్యం 400 మార్క్ దాటింది. టైమింగ్ కుదరక పంత్ వికెట్ కీపర్ చేతికి చిక్కాడు. దాంతో.. 382-7 వద్ద భారత ఏ జట్టు రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 416 పరుగుల విజయ లక్ష్యంతో ఇన్నింగ్స్ ఆరంభించిన సఫారీ ఏ టీమ్.. ఆట ముగిసే సరికి 25 పరుగులు చేసింది. ఓపెనర్లు జొర్డాన్ హెర్మన్(15 నాటౌట్), లెసెగో సెనొక్వెనె(9 నాటౌట్)లు అజేయంగా రోజును ముగించారు. తొలి ఇన్నింగ్స్‌లో నిప్పులు చెరిగిన ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, సిరాజ్‌లు మళ్లీ రాణిస్తే.. సఫారీ బ్యాటర్లకు కష్టాలు తప్పవు.

# అభిషేక్ నయా రికార్డు!

## – వెయ్యి పరుగులతో మైలురాయికి..




**వేద న్యూస్, డెస్క్:**

టీ20ల్లో వీరబాదుడుకు కేరాఫ్ అయిన అభిషేక్ శర్మ మరో రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియా పర్యటనలో దంచికొడుతున్న అభిషేక్ పొట్టి క్రికెట్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ రికార్డు సృష్టించాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ 27 ఇన్నింగ్స్‌ల్లో 1,000 రన్స్ పూర్తి చేసుకోగా.. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌ల్లో ఈ మార్క్ చేరుకున్నాడు. పొట్టి క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న అభిషేక్ శర్మ పరుగుల ప్రవాహం కొనసాగుతోంది. ఐపీఎల్ విధ్వంసాన్ని అంతర్జాతీయ మ్యాచు ల్లోనూ చూపిస్తున్న అభి.. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించాడు. కోహ్లీ టాప్‌లో ఉండగా.. కేల్ రాహుల్ (29 ఇన్నింగ్స్‌లు), సూర్య కుమార్ యాదవ్(31 ఇన్నింగ్స్‌లు), రోహిత్ శర్మ(40 ఇన్నింగ్స్‌లు)లు టాప్-5లో ఉన్నారు. బంతుల పరంగా చూస్తే అభిషేక్‌దే అగ్రస్థానం. ఈ డాషింగ్ బ్యాటర్ 528 బంతుల్లో వెయ్యి పరుగులు అందుకున్నాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో, ఇంగ్లండ్ చిచ్చరపిడుగు ఫిల్ సాల్ట్ 599 బంతుల్లో ఈ ఫీట్ సాధించారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ 604 బంతుల్లో, ఆండ్రూ రస్సెల్(వెస్టిండీస్), ఫిన్ అలెన్(న్యూజిలాండ్)లు 609 బంతుల్లో వెయ్యి క్లబ్‌లో చేరారు.

# ఓటీటీలోకి కె ర్యాంప్




**వేద న్యూస్, డెస్క్:**

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన తాజా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కే ర్యాంప్' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. దీపావళి కానుకగా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుని మంచి టాక్ సొంతం చేసుకుంది. అయితే థియేటర్‌లో మంచి విజయం అందుకున్న ఈ చిత్రం నెల రోజుల్లోపే ఓటీటీలోకి రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ నెల 15 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా (హీరోయిన్‌గా) ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహించాడు. సాయికుమార్, నరేశ్ వి.కె., కామ్నా జెఠ్మలానీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్స్‌పై రాజేశ్ దండా, శివ బొమ్మక్కు ఈ సినిమాను నిర్మించారు. ఎంటర్‌టైనర్ కథ విషయానికొస్తే..కుమార్ (కిరణ్ అబ్బవరం) పుట్టుకతోనే సంపన్నుడు. తండ్రి కృష్ణ (సాయికుమార్) అతి గారబంతో సర్వం సమకూర్చుతాడు. కానీ కుమార్ కి చదువు పట్టదు. పైగా ఎప్పుడూ డ్రింక్ చేస్తూ ఉంటాడు. తనని దారిలో పెట్టాలని కేరళలోని ఓ కాలేజ్ లో చేర్పుతారు. అక్కడ మెర్సీ జాయ్ (యుక్తి తరేజా)ని చూసి తొలి చూపులోనే ప్రేమలో పడిపోతాడు కుమార్. అయితే మెర్సీకి ఓ మానసిక సమస్య వుంటుంది. ఆ సమస్య ఏమిటి? దానికి కారణంగా ఈ ప్రేమకథ ఎలాంటి మలుపు తిరిగిందనేది మిగతా కథ.

# అది నా ఫేవరెట్ స్పాట్..

## –మనసు బాగోలేకపోతే శ్మశానానికి వెళ్లి వస్తా
## –'పొలిమేర' బ్యూటీ కామాక్షి భాస్కర్ల

**వేద న్యూస్, డెస్క్:**



మనసు బాలేకపోతే బయటికి షికారుకి వెళ్లి రావడం.. సినిమాకి వెళ్లడం. ట్రావెలింగ్‌కి వెళ్లడం చూస్తూ ఉంటాం. కానీ తన మనసు బాలేగకపోతే శ్మశానానికి వెళ్లి వస్తానని చెబుతుంది టాలీవుడ్ బ్యూటీ కామాక్షి భాస్కర్ల. పోలిమేర సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ తన సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొనగా.. ఈ ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కామాక్షి మాట్లాడుతూ.. "నా మనసు బాలేనప్పుడు బాగా డిప్రెషన్‌లోకి వెళ్లినప్పుడు శ్మశానానికి వెళ్లి వస్తుంటా. అక్కిడికి వెళితే ఒక తెలియని ప్రశాంతత దొరుకుతుంది. చాలా ఎనర్జీ వస్తుంది. మైండ్ కూడా ఎంతో రిలీఫ్‌గా అనిపిస్తుందంటూ" ఈ భామ చెప్పుకోచ్చింది. అయితే కామాక్షి మాటలను విన్న నెటిజన్లు.. హారర్ సినిమాలు చేసి చేసి కామాక్షి అందులోనే జీవిస్తుందంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. కామాక్షి ప్రస్తుతం అల్లరి నరేష్‌తో కలిసి '12ఎ రైల్వే కాలనీ' అనే థ్రిల్లర్ సినిమాలో నటిస్తుంది. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. నాని కాసరగడ్డ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

వేద న్యూస్
ఆదివారం నవంబర్ 09, 2025

# తలైవా సెల్యూట్

## – 50 ఏళ్ల సినీ ప్రయాణానికి రజనీకాంత్‌కు సన్మానం!



**వేద న్యూస్, డెస్క్:**

భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్ఎఫ్ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుందిబస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్%ొ% 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు. ఇక ఈ వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.

# టీమిండియా నుంచి సంజు ఔట్!

## – క్లారిటీ ఇచ్చిన సూర్యకుమార్




**వేద న్యూస్, డెస్క్:**

భారత యువ క్రికెటర్ సంజు శాంసన్ టీ20 జట్టుకు దూరం కానున్నాడా అనే ప్రశ్న పెద్ద చర్చకు దారితీస్తోంది. ఆస్ట్రేలియాపై జరుగుతున్న టీ20 సిరీస్‌లో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగానే సంజు శాంసన్‌కు చివరి రెండు మ్యాచ్‌లలో (నాలుగో, ఐదో టీ20) అవకాశం దక్కలేదు. మూడో టీ20లో కేవలం 2 పరుగులకే అవుట్ అయిన తర్వాత, శాంసన్‌ను పక్కన పెట్టడంపై ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ లైనప్‌పై చేసిన కీలక వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. మాజీ భారత క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగా, సంజు శాంసన్‌కు ఆస్ట్రేలియాతో జరిగిన చివరి రెండు టీ20 మ్యాచ్‌లలో తుది జట్టులో అవకాశం దక్కలేదు. మెల్‌బోర్న్‌లో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో సంజు శాంసన్‌కు నంబర్–3 స్థానంలో అవకాశం ఇవ్వగా, అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ వైఫల్యం తర్వాత నుంచే సంజును జట్టు నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి. సంజు శాంసన్ గతంలో ఓపెనర్‌గా చాలా బాగా ఆడాడు. బంగ్లాదేశ్‌పై సిరీస్ నుంచి ఓపెనింగ్ చేస్తున్న అతను 12 ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలతో సహా 417 పరుగులు చేశాడు. కానీ, శుభ్‌మన్ గిల్ జట్టులోకి తిరిగి రావడంతో అతని బ్యాటింగ్ స్థానం తరచుగా మారుతూ వచ్చింది. ఆసియా కప్‌లో ఓమన్‌పై నంబర్–3లో 56 పరుగులు చేసినా ఆ తర్వాత తన ఫామ్ సరిగా లేదు. బ్రిస్బేన్‌లో జరిగిన ఐదో టీ20 మ్యాచ్ టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు బ్యాటింగ్ లైనప్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ పిచ్ 200 పరుగుల కోసం కాదని ఆటగాళ్లంతా అర్థం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో మా ప్రదర్శన బాగుంది. ద్వైపాక్షిక సిరీస్‌ను గెలవడం ఎప్పుడూ మంచి అనుభూతిని ఇస్తుంది. మేము ఎల్లప్పుడూ మంచి కాంబినేషన్‌తో ముందుకు వెళ్లాలని కోరుకుంటాము. ఇది ఒక ఫార్మాట్. ఇందులో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌లు మినహా మిగిలిన ఆటగాళ్లందరూ తమ బ్యాటింగ్ స్థానంలో ఫ్లెక్సిబిలిటీ చూపించాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు. సూర్యకుమార్ యాదవ్ చేసిన ఈ ఫ్లెక్సిబిలిటీ వ్యాఖ్యలు సంజు శాంసన్‌ను పరోక్షంగా ఉద్దేశించినవే అని విశ్లేషకులు భావిస్తున్నారు. టెస్ట్, వన్డే జట్లలో చాలా కాలంగా చోటు దక్కని సంజు శాంసన్‌కు టీ20 జట్టు నుంచి కూడా ఉద్వాసన పలికితే, అది అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు దాదాపు ముగింపు కావచ్చునని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# వైఎస్ఆర్‌కు సెల్యూట్

## – కోయంబత్తూర్ ఘటనపై నటుడు విశాల్ ఆవేదన



**వేద న్యూస్, డెస్క్:**

కోయంబత్తూర్ విమానాశ్రయం సమీపంలో ఓ కళాశాల విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. తన స్నేహితుడితో కారులో ఉన్న ఓ విద్యార్థినిని ముగ్గురు యువకులు అపహరించి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. అయితే ఈ ఘటనపై స్పందిస్తూ.. రాత్రిపూట ఆ విద్యార్థిని బయటకు ఎందుకెళ్లిందని ఎమ్మెల్యే ఈశ్వరన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అరాత్రి పురుషుడితో బయటకు వెళ్లడాన్ని సామాజిక పతనంగా అభివర్ణించారు. దీంతో ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా హీరో విశాల్ సైతం ఈ వ్యవహారంపై స్పందించాడు. విశాల్ ఎక్స్ వేదికగా రాసుకోస్తూ.. "ఆ సమయంలో ఆ ప్రదేశంలో బాధితురాలు ఎందుకు ఉందని నిందించడం ఆపండి. దేశంలో పెరిగిపోతున్న ఈ అత్యాచారాలను రాజకీయం చేయండి మానుకోండి. న్యాయవ్యవస్థ ముందు మోకరిల్లి అడుగుతున్నా.. మీ కాళ్లు పట్టుకుంటా.. దయచేసి ఇంత దారుణమైన అఘాయిత్యానికి ఒడిగట్టిన నిందితులకు మరణశిక్ష వేయండి. గతంలో నిర్భయ ఉదంతాలను చూశాం. ఏడేళ్ల బాలికను అత్యాచారం చేయడంతో పాటు కన్న తల్లిని నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన వ్యక్తి సుదీర్ఘ విచారణ తర్వాత గత నెలలో నిర్దోషిగా బయటకు వచ్చాడు. ఇలాంటివి సౌదీ అరేబియా వంటి దేశాల్లో సాధ్యమవుతాయా? ఎన్నటికీ దోషులుగా తేలమన్న ధైర్యం వల్లే నేరస్తులు మరింత రెచ్చిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి నేరాలు జరిగినప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకున్న చర్యలు నిజంగా మెచ్చుకోదగినవి. ఆయనకు నేను సెల్యూట్ చేస్తున్నా.." అని విశాల్ ట్వీట్ చేశాడు.

# భారత్, పాక్ పోరు లేనట్లేనా..?

## – 2028లో ఒలింపిక్స్ క్రికెట్




**వేద న్యూస్, డెస్క్:**

ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఒక రకమైన హైటెన్షన్ వాతావరణం ఉంటుంది. ముఖ్యంగా క్రికెట్ ఫ్యాన్స్ కు ఈ రెండు దేశాల మ్యాచ్ అంటే పండుగే. అందుకే ఈ దాయాది దేశాల మ్యాచ్ కు సంబంధించిన టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడు పోతుంటాయి. ఇటీవల జరిగిన ఆసియా కప్ లో భారత, పాక్ మూడు సార్లు తలపడ్డాయి. ఆ మూడు మ్యాచుల్లోనూ ఇండియానే విజయం సాధించింది. ఇది ఇలా ఉంటే 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ ఉండనున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఇండియా, పాకిస్థాన్ పోరు జరిగే అవకాశాలు కన్పించట్లేదు. ఐసీసీ రూపొందించిన కొత్త నిబంధనలతో భారత్–పాక్ మ్యాచ్ జరగడం అసాధ్యమే అనే టాక్ వినివిస్తోంది. లాన్ ఏంజెలెస్ 2028 వేదికగా జరిగే ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ఎలా నిర్వహించాలన్న దానిపై ఐసీసీ కొన్ని రూల్స్ ను రూపొందించింది. తాజాగా దుబాయ్‌లో జరిగిన సమావేశంలో వీటిని ఖరారు చేసినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఆరు జట్లు చొప్పున పురుషులు, మహిళల జట్లు ఈ టోర్నీలో పాల్గొననున్నాయని ఆ కథనంలో పేర్కొన్నాయి. ఖండాల ప్రాతిపాదికన ఈ జట్లను ఎంపిక చేయాలని ఐసీసీ నిర్ణయించినట్లు సమాచారం. ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా ఖండాల్లో టాప్‌లో ఉన్న జట్లకు ఒలింపిక్స్‌లో నేరుగా ప్రవేశం లభిస్తుంది. అలానే ఆతిథ్య దేశంకు చోటు దక్కనుంది. ఆరో జట్టును క్వాలిఫయర్ రౌండ్ ఏర్పాటుచేసి నిర్ణయిస్తారు. ఐసీసీ ర్యాంకుల ప్రకారం ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, ఆఫ్రికా నుంచి సౌతాఫ్రికా, యూరప్ నుంచి ఇంగ్లాండ్ జట్లు అర్హత సాధించే అవకాశం ఉందని సమాచారం. 2028లో జరిగే ఈ ఒలింపిక్స్‌కు అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్యం కల్పిస్తున్నాయి. ఈ రెండింటిలో ఒక జట్టును ఆతిథ్య జట్టు కింద ఎంపిక చేయనున్నారు. ఇక, ఆరో స్థానం కోసం క్వాలిఫయర్ పోటీలపై త్వరలోనే ఐసీసీ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఒలింపిక్స్ అనేది గ్లోబల్ ఈవెంట్ కనుక అన్ని ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం ఉండేందుకు ఒక్కో రీజియన్ నుంచి ఒక్కో జట్టును ఎంపిక చేసి క్వాలిఫయర్ రౌండ్ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఆ విధంగా చూస్తే ఆసియాలో ర్యాంకింగ్స్ ప్రకారం పాక్‌కు ప్రాతినిధ్యం దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని క్రీడా నిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే ఈ టోర్నీలో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఉండకపోవచ్చు. ఆసియా కప్ లో భారత్, పాక్ మధ్య కరచాలన వివాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆసియా కప్ విన్నర్ గా నిలిచిన ఇండియాకు ఇప్పటి వరకు ట్రోఫీని ఏసీసీ ఛైర్మన్, పాక్ మంత్రి నఖ్వీ అందజేయలేదు.

# ప్రొద్దుటూరు దసరా డాక్యుమెంటరీ

## – ఓటీటీలో స్ట్రీమింగ్.. ప్రేక్షకుల ఆదరణ




**వేద న్యూస్, డెస్క్:**

రాయలసీమలోని ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాలు ఎంత ఘనంగా వైభవంగా జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ వేడుకలను చూడటానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలే ప్రజల కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వచ్చి తిలకిస్తారు. అయితే ఈ అద్భుతమైన దసరా వేడుకల వైభవాన్ని దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో మురళీ కృష్ణ తుమ్మ అనే దర్శకుడు దీనిపై ఓ ప్రత్యేక డాక్యుమెంటరీని రూపొందించారు. 'బాల్కనీ ఒరిజినల్స్' బ్యానర్ మీద, బుశెట్టి జువెల్లర్స్ సమర్పణలో ప్రేమ్ కుమార్ వలపల ఈ డాక్యుమెంటరీని నిర్మించారు. ఈ డాక్యుమెంటరీని కొత్త టీం అద్భుతంగా, కన్నుల పండువగా తెరకెక్కించిందని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అక్టోబర్ 31న విడుదలై మంచి ఆదరణ పొందిన ఈ డాక్యుమెంటరీ తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ తెలుగు ఓటీటీ సంస్థ అయిన ఈటీవీ విన్ లో ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. సుమారు 40 నిమిషాల నిడివి ఉన్న ఈ డాక్యుమెంటరీ.. ప్రొద్దుటూరులో జరిగే దసరా ఉత్సవాలు, ఆచారాలు, సాంస్కృతిక వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించింది. ఈ డాక్యుమెంటరీకి స్టార్ సర్కిల్స్ డిజిటల్ ప్రమోషన్స్ అందించగా, కిలారి సుబ్బారావు పీఆర్‌ఓగా వ్యవహరించారు. 'బాల్కనీ ఒరిజినల్స్' బ్యానర్ నుంచి మరిన్ని సినిమాలు, డాక్యుమెంటరీలు రానున్నాయని సమాచారం.

# మహిళలకు అండగా..

## – కేంద్ర ప్రభుత్వ పథకం 'ఉద్యోగిని'




**వేద న్యూస్, డెస్క్:**

దేశంలోని మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ఎదగాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగిని పథకాన్ని తీసుకువచ్చింది. మహిళలు స్వయం ఉపాధి సాదించాలని, ఆర్థికంగా ఎదగాలని వారికి ఆర్థిక భరోసా ఇస్తోంది. సొంత వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు వడ్డీ లేని రుణాలు లేదా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తోంది. అంతేకాకుండా రుణాల చెల్లింపులో కూడా సబ్సిడీ ఇస్తోంది. మహిళలు స్వంత కాళ్లపై నిలబడి వ్యాపార రంగంలో రాణించాలని కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఈ పథకాన్ని పలు రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కూడా అమలవుతోంది. మహిళలు సొంతంగా చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రారంభించడానికి ఉపయోగ పడుతోంది. లోన్ ఎంత వస్తుంది? 'ఉద్యోగిని' పథకం కింద మహిళలు గరిష్టంగా రూ. 3 లక్షల వరకు లోన్ వస్తుంది. ఈ రుణానికి మహిళలు ఎలాంటి సెక్యూరిటీ ఇవ్వాల్సిన పని లేదు. ఈ లోన్ తిరిగి చెల్లించడానికి బ్యాంకులు సుమారుగా 3 నుంచి 7 సంవత్సరాల వరకు సమయాన్ని ఇస్తాయి. ఇది తీసుకున్న లోన్ మొత్తం, బ్యాంకు నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. దరఖాస్తు చేయనున్న మహిళ వయస్సు 18 నుంచి 55 ఏళ్ళ మధ్య ఉండాలి. దరఖాస్తుదారు ఇంతకుముందు ఏ ఆర్థిక సంస్థ నుంచి తీసుకున్న రుణాలకూ ఎగవేతదారుగా ఉండకూడదు. దరఖాస్తుదారు కుటుంబ వార్షిక ఆదాయం సాధారణంగా రూ. 2,00,000 మించకూడదు. వితంతువులు, వికలాంగులు, దళిత మహిళలు వంటి కొన్ని వర్గాల మహిళలకు అన్యువల్ ఇన్ కమ్ లిమిట్ వర్తించదు. ఇక కొన్ని రాష్ట్రాల్లో అయితే ఆ రాష్ట్రంలో శాశ్వతంగా నివసిస్తున్నవారై ఉండాలి.